# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



బుధవారం 23 అక్టోబర్ 2024,
పేజీలు 09


# భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

## -రాష్ట్ర రోడ్లు-భవనాలు, రవాణా శాఖ కార్యదర్శి దాసరి హరిచందన

**మంచిర్యాల ప్రతినిధి, 22అక్టోబర్, సూర్య మేజర్ న్యూస్ :**



జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు-భవనాలు, రవాణా శాఖ కార్యదర్శి దాసరి హరిచందన అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి జాతీయ రహదారుల శాఖ ఉన్నత అధికారులతో కలిసి జాతీయ రహదారులు 163జి, 63 లకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత జిల్లాల కలెక్టర్లు, జాతీయ రహదారుల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు-భవనాలు, రవాణా శాఖ కార్యదర్శి మాట్లాడుతూ జాతీయ రహదారుల నిర్మాణంలో భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మంచిర్యాల-వరంగల్-ఖమ్మం- విజయవాడ జాతీయ రహదారి 163జి 334 కిలోమీటర్ల మేర ఉంటుందని, ఇందుకు గాను 1 వేయి 383 హెక్టార్ల భూమి సేకరించవలసి ఉంటుందని, ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల జాతీయ రహదారి 63 నిర్మాణం 132 కిలోమీటర్ల మేర ఉంటుందని, 536.9 హెక్టార్ల భూమి సేకరించవలసి ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో భూ సేకరణ అవార్డు జారీ చేసి భూ బదలాయింపు జరుగని సంబంధిత రైతులు, భూ యాజమాన్యాలతో చర్చించి ఆర్బిట్రేషన్కు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు నేరుగా రైతులతో చర్చించి జాతీయ రహదారుల సంస్థ ద్వారా మెరుగైన పరిహారం అందిస్తామని భరోసా కల్పించాలని, రహదారుల నిర్మాణంలో కోల్పోతున్న అటవీ శాఖ భూములకు ప్రత్యామ్నాయ భూములను గుర్తించాలని, అటవీ శాఖ ద్వారా.. మిగితా... 4లో

మంచిర్యాల జిల్లాలోని

# రౌడీషీటర్స్ కి కౌన్సిలింగ్

### - రౌడీ షీట్ ఉన్న ప్రతి ఒక్కరిపై ప్రత్యేకంగా నిఘా

### - పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్




**మంచిర్యాల టౌన్, అక్టోబర్ 22,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జోన్ లోని పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం జిల్లాలోని రౌడీషీటర్ల ప్రవర్తన లో మార్పు కోసం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి నుండి రౌడీ షీటర్స్ ఉన్న వారి పేర్లు గాని,మొహాలు గాని ఎలాంటి కేసులోనైనా,గ్రూపు తగాదాలలో ఐనా ఎవరి ప్రోద్బలంతో నైనా ,ఎవరైనా ఫోన్లులలో చెప్పడం వలన గాని నేరాలలో పాలుపంచుకోకూడదు అని అన్నారు.నేటి కౌన్సిలింగ్ హాజరైన వారిలో ఎవరైనా భవిష్యత్తులో నేరాలలో పాలుపంచుకుంటే చట్టం లో ఉన్న ఆక్ట్ల ప్రకారం శాశ్వతంగా జైలు జీవితం గడప వలసి వస్తుందని సిపి హెచ్చరించారు.కౌన్సెలింగ్ నిర్వహించడానికి ప్రధాన కారణం మీ నేర ప్రవృత్తిని విడిచి కుటుంబ సభ్యులతో కలిసి మంచి జీవన ఉపాధి ఏర్పరచుకొని సత్ప్రవర్తనడం మెలగాలని అన్నారు.కొంతమంది చెప్పిన మాటలు విని,నమ్మి చట్ట వ్యతిరేకమైన కార్యకాలపాలు పాల్పడితే బిర్యాని ప్యాకెట్లు,మందు,.... మిగితా 4లో

బాల్య వివాహాలను

# ప్రోత్సహిస్తే కఠిన చర్యలు

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో బాల్య వివాహాల నియంత్రణ, బాలల అక్రమ రవాణ, లైంగిక వేధింపులు తదితర అంశాలపై ఆమె స్థానిక సంస్థల అదనపు




కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో బాల్య వివాహాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తండాలు, గూడాలు, గ్రామీణ ప్రాంతాలలో బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలను తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు వివరించాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో బాల్యవివాహాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు బాల్య వివాహాల నిర్మూలన పట్ల విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామీణ, మండల, జిల్లాస్థాయిలో కమిటీలు ఏర్పాటుచేసి బాల్య వివాహాల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని అన్నారు. మిగితా... 4లో

వినీతి ఆయోగ్ కింద చేపట్టిన పనులను

# సమర్థవంతంగా నిర్వహించాలి

### - ఎన్.ఐ.డి.సి. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా డైరెక్టర్

### సెంట్రల్ ప్రబారి రజత్ కుమార్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 22 అక్టోబరు, సూర్య మేజర్ న్యూస్**

నీతి ఆయోగ్ పథకం క్రింద జిల్లాలో చేపట్టిన ఆకాంక్షత కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న వివిధ పనులను సమర్ధవంతంగా నిర్వహించాలని ఎన్.ఐ.డి.సి. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా డైరెక్టర్ సెంట్రల్ ప్రబారి రజత్ కుమార్ అన్నారు.



మంగళవారం న్యూఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో నీతి ఆయోగ్ క్రింద కొనసాగుతున్న పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సెంట్రల్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన ఆకాంక్షత కార్యక్రమం సంబంధిత పనులను అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలని, సంబంధిత శాఖల సమన్వయంతో పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం లతో కలిసి హాజరయ్యారు. మిగితా... 4లో

కొనో కార్పస్ మొక్కలు తొలగించాలని

# ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కు వినతి

**బెల్లంపల్లి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

గత ప్రభుత్వం హరితహారం పట్టణ సుందరీకరణలో భాగంగా బెల్లంపల్లి మున్సిపాలిటీలో రోడ్డు డివైడర్ల పై నాటిన కొనొకార్పాస్ మొక్కలతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని ఎం సీ పీ యూ పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ తెలిపారు.ఈ మేరకు ప్రసాద్ బెల్లంపల్లి ఫారెస్ట్ డివిజనల్ ఆఫీస్ ఎదుట కొద్ది సేపు నిరసన తెలిపిన అనంతరం ఎఫ్ డీ వో కు ఈ సమస్య పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల




ద్వారా వచ్చే గాలి పీల్చినా, ఆ మొక్కల నీడన నడిచినా ప్రజలు శ్వాసకోశ వ్యాధులతో పాటు, దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడే ప్రమాదం నెలకొందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎం సీ పీ ఐ యూ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పనులేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల స్ఫూర్తి కొమురం భీమ్

**నార్నూర్ అక్టోబర్ 22 సూర్య మేజర్ న్యూస్**





నిజాం సర్కార్ తో అలుపెరుగని పోరాటం చేసిన ఆదివాసీ జాతి రత్నం కొమురం భీమ్ పోరాటాలకు స్ఫూర్తిగా నిలుస్తారని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ అన్నారు. కొమురం భీం 84వ వర్ధంతి సందర్భంగా నార్నూర్ మండల కేంద్రంలో అయన విగ్రహానికి పూల మాల వేసి శ్రద్దాంజలి ఘటించారు. అడవి బిడ్డల హక్కులు సాధించడం కోసం దాదాపు 12 సంవత్సరాలు పోరాడి అసువులు బాసిన గొప్ప పోరాట యోధుడని కొనియాడారు. ఆదివాసుల అస్తిత్వాన్ని చాటిన సామాజిక పరివర్తకుడు అని అన్నారు. అయన పోరాటాల నుంచి స్ఫూర్తి పొంది హక్కుల కోసం కదం తొక్కాలని అయన అన్నారు. కార్యక్రమంలో ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్, జిల్లా సార్మేడి దుర్గు పటేల్, వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ యునుస్ అక్బాని, తుడుందెబ్బ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావ్, జేపీసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తం,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జ్ఞానోబా పుష్కర్,మాజీ జడ్పీటీసీ కర్మాన్కార్ బ్రీజులాల్, పెసా చైర్మన్ రాథోడ్ సికిందర్, ప్యాక్స్ ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, డైరెక్టర్ కాంతారావ్ దుర్గే, జై భారత్ అధ్యక్షుడు పెందూర్ దీపక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవ్ రావ్ లోఖండే, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే ఆలీ, మేస్రం శేఖర్, నార్నూర్ సిఐ రహీం పాషా, ఉట్నూర్ సిఐ మొగిలి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రూప్ దేవ్,మడావి మాన్కు, మాజీ ఎంపీపీ మేస్రం రూప్ దేవ్, కనక ప్రభాకర్,ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి అర్క గోవింద్, మాజీ ఉప సర్పంచ్ చౌహాన్ మహేందర్, చంద్రశేఖర్,పిడి విశ్వనాథ్, అన్నా భావు సాటే కమిటీ మండల అధ్యక్షుడు కోర్రల మహేందర్, బాజీరావు, సయ్యద్ ఖాసిం, జాకిరుల్లా ఖాన్, మాజీ ఎంపిటిసి రమేష్,మాణిక్ మరియు ఆదివాసీ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేషనల్ క్రైమ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ జిల్లా జనరల్ సెక్రెటరీగా నియామకం

**ఇచ్చోడ,22అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

ఇచ్చోడ మండల కేంద్రంలోని కోకస్ మన్నూర్ గ్రామానికి చెందిన పట్ల గోవర్ధన్ నేషనల్ క్రైమ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ అదిలాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లానేషనల్ క్రైమ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్ మండల కేంద్రంలో మంగళవారం రోజున ఆయన చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో నేషనల్ క్రైమ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలి

### - బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత



**బెల్లంపల్లి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

కూరగాయల వ్యాపారులు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత-శ్రీధర్ సూచించారు. మంగళవారం బెల్లంపల్లి పట్టణంలో నూతనంగా ప్రారంభించిన సమీకృత కూరగాయల మార్కెట్ ను సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో నూతన వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్లో వ్యాపారస్తులు వారికి కేటాయించిన స్థలంలో వాళ్లు అమ్ముకుంటున్నారని, బెల్లంపల్లి పట్టణంలోని నూతన బస్టాండ్ నుంచి కాంట చౌరస్తా వరకు ఉన్నటువంటి వ్యాపారస్తులు ఎవరైతే ఉన్నారో వారు వారి యొక్క షాప్ లో ముందున్నటువంటి డ్రైనేజ్ మీద ఎవరు కుడా అమ్మకాలు చేయరాదని అన్నారు. పండ్ల వ్యాపారులు, ఎవరైతే రోడ్లమీద ఇతర సామాగ్రి అమ్ముతున్నటువంటి వ్యాపారస్తులు ఎవరైతే ఉన్నారో బెల్లంపల్లి పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు జరగకుండా వారికి కూడా నూతన కూరగాయల మార్కెట్ ముందు ఉన్న బంకర్ స్థలంలో వారికి కేటాయించబడుతుందని, ప్రతి ఒక్కరూ బెల్లంపల్లి పట్టణం అభివృద్ధి కొరకు, అదేవిధంగా ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఆమె వెంట 19వ వార్డ్ గౌరవ కౌన్సెలర్ కొమ్ముల సురేష్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది, వ్యాపారస్తులు ఉన్నారు.

## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు

**ఇచ్చోడ అక్టోబర్ 22 సూర్య మేజా న్యూస్**



మండల కేంద్రంలోని జల్ద గ్రామంలోని 12 ఏళ్ల చిన్నారి, తండ్రి పొట్టకూటి కోసం ఎడారి దేశం కు వలస వెళ్లి కూలీ పనులు, తల్లి ఇంటి వద్ద ఉంటూ కూలీ పనులు. రెక్కడితే గాని డొక్కాడని బతుకులు వారివి, కానీ ఉన్న దాంట్లో సంతోషంగా జీవిస్తున్న వారి జీవితాల్లో అనుకోని ఆపద వచ్చింది. నిరుపేద కుటుంబానికి చెందిన అల్లెపు సంధ్య -రాములు దంపతులకు ముగ్గురు సంతానం వారిలో పెద్ద కూతురైనా అల్లెపు రామకుమారి (12)కి బ్రెయిన్ ట్యూమర్ వ్యాధి సోకి నిజామాబాదు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.చేతిలో ఉన్న డబ్బులతో చికిత్స అందించారు. కానీ ఇప్పుడు వారి చేతిలో చిల్లి గవ్వ లేక ఆ పాప ప్రాణాపాయ స్థితిలో ఉంది. మెరుగైన చికిత్స కోసం రూ 4 లక్షల వరకు అవసరం ఉందని వైద్యులు సూచించారు. పాప ప్రాణాలను కాపాడటం లో మన వంతు సహాయం అందిద్దాం.దాతలు ముందుకు రావాలని కోరుతున్న చిన్నారి తల్లిదండ్రులు.

### తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ వారి పిలుపుమేరకు నిరసన




**ఇచ్చోడ అక్టోబర్ 22 సూర్య మేజర్ న్యూస్,**

పెండింగ్లో ఉన్న ఐదు డిఏ లను విడుదల చేయాలని,పిఆర్ సిని వెంటనే అమలు చేయాలని ఈరోజు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో జెడ్పిఎస్ఎస్ కోకస్మన్నూర్ పాఠశాల ఉపాధ్యాయులు నిరసన తెలుపడం జరిగింది. డిఎల విడుదలలో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం మంచిది కాదని తపస్ మండల కార్యదర్శి జి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## ఆదివాసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన కొమురం భీం పోరాటస్ఫూర్తి అందరికీ ఆదర్శనీయం

**ఆదిలాబాదు,22అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**



ఆదివాసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన కొమురం భీం పోరాటస్ఫూర్తి అందరికీ ఆదర్శనీయం,ఆదివాసీల హక్కుల కోసం నిరంకుశులతో పోరాడిన గోండు వీరుడు కొమురం భీమ్ పోరాట పటిమ ఎన్నటికీ మరువలేనిదని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. కొమురం భీం గారి జయంతిని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కొమురంభీం కూడలిలో అయన విగ్రహానికి కాంగ్రెస్ నేతలతో కలిసి నివాళులు అర్పించారు. ఆ మహనీయుడి సేవలను గుర్తుచేసుకుంటూ నినాదాలు చేసారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మగౌరవ, స్వయం పాలన, ప్రజా పాలన ఉద్యమాలకు నిత్య స్ఫూర్తిగా, గిరిజనుల ఆరాధ్య దైవంగా కొమురం భీమ్ గారు నిలిచారని అన్నారు. జల్ -జంగిల్-జమీన్ అని నినదించి ఆదివాసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఆయన ప్రతీ ఒక్కరికి స్ఫూర్తిప్రదాతగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో మావల మండల్ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ ) ఆదిలాబాద్ టౌన్ కార్య నిర్వహక అధ్యక్షులు కనక గంగారాం ఉపాధ్యక్షులు కొట్నాక్ భరత్, ఆదివాసీ ఆదిలాబాద్ రూరల్ మండల్ అధ్యక్షులు మాడవి సంతోష్, కొమురం భీం ఆశయ సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి మెస్రం భరత్, మాజీ ఎంపీపీ అల్ల గోవర్ధన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు ఎన్ఎస్‌యుఐ మావల మండల్ అధ్యక్షులు మర్సకోల్ల గౌతమ్, కుదురుపాక సురేష్, కొరటి ప్రభాకర్, చారి, అన్నం సంటేన్న ,వెంకటేష్, రంజిత్ రెడ్డి, శ్రీకాంత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు పనులు యదావిధిగా జరగాలని

## అధికారులను సూచించిన ఎమ్మెల్యే

**ఇచ్చోడ అక్టోబర్ 22 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో సెంటర్ లైటింగ్ రోడ్డును ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించారు. రోడ్డు పనులను అధికారులు వెంటనే యధావిధిగా కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి తమ బాధ్యత అని నేను అందరి వాడినని ప్రజల కోసం అన్ని వేళలా శ్రమిస్తానని అన్నారు రాబోయే రోజుల్లో ఇచ్చోడ చూడ్డానికి అందంగా మెరుస్తుందని అన్నారు.



### సుంకిడి అంగన్వాడీ కేంద్రంలో

# చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం పై ఆరా

**- మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆకస్మికంగా తనిఖీ - అంగన్వాడీలో చిన్నారులు ఏడుస్తుంటే వారిని చాక్లెట్ అందించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా - విద్యార్థులతో పుస్తకంలో పాఠాలను చదివించిన కలెక్టర్**

**సిరికొండ అక్టోబర్ 22 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల సుంకిడి అంగన్వాడి కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సిరికొండ జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా మంగళవారం సిరికొండ మండలలోని సుంకిడిలో అంగన్వాడి కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లను ఆకస్మికంగా తనిఖీ చేసి అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు





అందిస్తున్న పౌష్టికాహారం పై ఆరా తీశారు. 3 సంవత్సరాలలోపు పిల్లలందరికీ బాలామృతం తో పాటు మంచి పౌష్టికాహారం అందజేసి వారి ఎదుగుదలను ఎప్పటికప్పుడు గమనిస్తు ఉండాలని అన్నారు.

బరువు తక్కువగా ఉన్న చిన్నారుల పై ప్రత్యేక దృష్టి సారించాలని, కేంద్రం లో ఉన్న చిన్నారుల లో శ్యామ్ మామ్ పిల్లలను గుర్తించి



పౌష్టికాహారం అందించాలని, అంగన్వాడి టిచర్ కు ఎత్తు, బరువుల పై అవగాహన ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ఏడుస్తుంటే వారిని సముదాయిస్తు చాక్లెట్స్ అందించారు. అనంతరం అక్కడే ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను స్వయంగా పరీక్షించారు. విద్యార్థులతో పాఠ్య పుస్తకం లోని పాఠాలను చదివించిన సందర్భం లో విద్యార్థులు చక్కగా చదవడంతో వారిని అభినందించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని, టీచర్ల సమస్య లేనందున పాఠశాలకు విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థుల హాజరు రిజిష్టర్ పరిశీలించి గైర్హాజర్ అయినా విద్యార్థుల గురించి అడిగి తెలుసుకొని, విద్యార్థులు గైర్హాజర్ కాకుండా తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని అన్నారు. సిరికొండ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను సందర్శించి, తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులు అన్నా, చెల్లి ఇద్దరిని బాలికను అదిలాబాద్ రెసిడెన్షియల్ పాఠశాల సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో, బాలుడిని ఇచ్చోడ బాయ్స్ స్కూల్‌లో చేర్పించుటకు ఆర్ సిఓ తో కలెక్టర్ మాట్లాడారు. పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకొని ప్రణాళిక బద్ధంగా కష్టపడి బాగా చదవాలని అన్నారు. విద్యార్థులు లక్ష్య సాధనకు కార్యచరణ ప్రణాళిక రూపొందించుకొని పదవ తరగతి లో పదికి పది శాతం సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, విద్యతోనే గౌరవం లభిస్తుందని అన్నారు. మధ్యహ్నం భోజనం పై విద్యార్థులను



అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనంలో పప్పుతో పాటు ఆకు కూరలు, కూరగాయలు ఎక్కువగా ఉండాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. చదువులో, సబ్జెక్టులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, అభ్యాస సామర్థ్యాలను పెంపొందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ ప్రణీత, తహశీల్దార్ తుకారాం, ప్రిన్సిపాల్, ఎంపిడిఓ, రవీందర్, ఎంపిఒ రెవెన్యూ అధికారులు డిప్యూటీ తహశీల్దార్ ఉపేంద్ర విల్లాస్ దేవిదాస్ గణేష్ ఐకెపి సిబ్బంది సంతోష్ అంగన్వాడి టిచర్, ఆశ వర్కర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సోయంగూడలో ఘనంగా కుంరంభీం 84వ వర్ధంతి

**గుడిహత్నూర్: అక్టోబర్ 22 మేజర్ సూర్య న్యూస్:**

మండలంలోని తోషం తాండ ఎక్స్ రోడ్డు వద్ద సోయంగూడ గ్రామస్తులు కలిసి గ్రామ పటేల్ అధ్వర్యంలో మంగళవారం కుంరం భీం 84 వ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి జెండాను ఆవిష్కరించారు చిత్రం పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆదివాసీ గిరిజన సాంప్రదాయ బద్దంగా డోలు సన్నాయి వాయిద్యాలతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ పటేల్ మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వం మారిన ఆదివాసీల బతుకులు మారడం లేదు కుంరం భీం జల జంగిల్ జమీన్ కోసం పోరాడిన నేటికీ అదివాసిల చట్టాలు 1/70 పేసా చట్టాలు అమలు చేయడం లేదు ఎప్పుడూ అయితే ఆదివాసీల చట్టాలు పకడ్బందీగా మేలుచేస్తారో అప్పుడే ఆదివాసులకు నిజమైన న్యాయం జరుగుతుంది అన్నారు కార్యక్రమంలో గ్రామ పటేల్ సోయం భారత్, దెవరీ సోయం జుగదిరావ్, మహాజన్, సోయం లక్ష్మణ్, ఉర్వేత నాగోరావ్, పెందుర్, బందు, సోయం రాములు, వేద్మ చంపత్



రావ్, మెస్రం, జంగు, వెడ్మం రావుజి గ్రామ పెద్దలు మహిళలు యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొమరం భీమ్ 85 వ జయంతి వేడుకలు

**నార్నూర్ అక్టోబర్ 22 సూర్య మేజర్ న్యూస్**

నార్నూర్ మండలంలోని గుంజల గ్రామంలో ఆదివాసీ ముద్దు బిడ్డా కొమరం భీమ్ 85 వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. గుంజాల గ్రామ పటేల్ , గ్రామ పెద్దలు, గ్రామ యువత , అందరూ కలిసి కొమరం భీమ్ విగ్రహానికి ఘన నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో గవాలే అమర్ నాథ్ పాల్గొని



కొమరం భీమ్ నివాళులు అర్పించి వందనం చేశారు. అనంతరం గవాలే అమర్ మాట్లాడుతూ కొమరం భీమ్ ఆదివాసీల దైవము అని, ఆదివాసీ హక్కుల కై జల్ , జంగిల్ , జమీన్ కోసం పోరాడిన గొప్ప యోధుడు అని పేర్కొన్నారు. నా ఆదివాసీ సోదరులు అందరూ వారి పోరాట స్ఫూర్తితో , అందరూ ఐక్యముగా ఉండాలని తెలిపారు. గుంజల గ్రామ పెద్దలు కుమ్ర లక్షన్ పటేల్, కుమర జ్ఞానేశ్వర్, కోత్నక్ కృష్ణా, కుమర గవాస్కర్, పెందుర్ రామేశ్వర మహారాజ్, పెందుర్ జంగు ఆత్రం గణపతి రావ్, కుంర చంద, పెందుర్ దిగంబర, ఆత్రం సిద్దేశ్వర్, గెడం విజయ్ కుమార్, అనిల్ కుమార్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొమరం భీం విగ్రహ ఆవిష్కరణకు ఎంపీకి ఆహ్వానం



**సిరికొండ అక్టోబర్ 22 సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 25 న సిరికొండ మండల రాయిగూడ గ్రామస్తులు అధ్వర్యంలో అమర వీరుడు కుమరం భీం విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావలని అదిలాబాద్ జిల్లా ఎంపీ గోడం నగేష్ కు తన నివాసంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ పంద్రం హనుమంత్ రావు, దేవరి పంద్రం శ్రీకాంత్, మాజీ సర్పంచ్ జుగనక కృష్ణ, పెందుర్ లక్ష్మణ్, పెందుర్ జకెశ్, ఆత్రం హనుమంత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అమ్ముతూ పట్టుబడిన నిందితులు

**శ్రీరాంపూర్, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఆర్కే సిక్స్ నుంచి ఆర్కేపి మైన్స్ రోడ్డు లో

సోమవారం సాయంత్రం ఇద్దరు వ్యక్తులు గంజాయి అమ్ముతున్నట్లుగా, సమాచారం అందుకున్న శ్రీరాంపూర్ పోలీసులు, అక్కడ ఏరియాలోని చెట్లపొదలకు వెళ్ళగా, పారిపోతున్న ఇద్దరు నిందితులను పట్టుకున్నారు. వారు అక్కడ గంజాయి త్రాగడానికి అలవాటు పడి, జల్సాలకు అలవాటుపడి, తక్కువ ధరకు గంజాయి కోనుగోలు చేసి , వారు గంజాయి తాగుతున్నారని గుర్తించారు. దెబ్బటి నవదీప్, వడ్డేపల్లి యశ్వంత్ అనే నిందితుల నుంచి 210 గ్రాముల గంజాయి, బైక్, రెండు సెల్ ఫోన్స్ స్వాదీన పరుచుకున్నామని, నిందితులపైన కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నామని శ్రీరాంపూర్ పోలీసులు అన్నారు.



సూర్య
బుధవారం 23 అక్టోబర్ 2024

# భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

## -రాష్ట్ర రోడ్లు-భవనాలు, రవాణా శాఖ కార్యదర్శి దాసరి హరిచందన

మొదటి పేజీ తరువాయి...

అటవీ శాఖ ద్వారా అవసరమైన అనుమతుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఆర్బిట్రేషన్లో లో జాతీయ రహదారుల అధికారులను భాగస్వామ్యం చేయాలని, భూ సేకరణ ప్రాంతాలలో జరిగిన అత్యధిక విలువ గల లావాదేవీల దస్తావేజులను ఆర్బిట్రేషన్ ద్వారా జారీ చేసే అవార్డులతో జత చేయాలని, ఆర్బిట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, వివరాలతో నివేదిక సమర్పించాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భాగంగా జిల్లా పరిధిలో 110 హెక్టార్ల భూమి సేకరించవలసి ఉండగా ఇప్పటికే 83 హెక్టార్ల భూమి అప్పగించడం జరిగిందని, మిలిగిన 27 హెక్టార్లలో 12 హెక్టార్లు ప్రభుత్వ భూమి కాగా పంట సాగులో ఉన్న భూమిని నవంబర్ 10వ తేదీలోగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని, రైతులు తమ వంతు సహకారం అందిస్తున్నారని తెలిపారు. జాతీయ రహదారి 63 నిర్మాణంలో భూసేకరణలో భాగంగా భూ యజమానులతో చర్చించి ఆర్బిట్రేషన్కు వచ్చే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ క్రమంలో కోర్టు కేసులను పూర్తి చేసి సంబంధిత నివేదికలను త్వరలోనే అందిస్తామని తెలిపారు.



అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో రోడ్లు-భవనాలు, ఆబ్కారీ-మద్యనిషేధ, అటవీ, ఉద్యానవన, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులతో జాతీయ రహదారుల నిర్మాణంలో భూసేకరణపై సమీక్ష నిర్వహించారు. జిల్లా పరిధిలో భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, భూములలో ఉన్న ఆయా శాఖల బోర్వెల్స్, ప్రభుత్వ భవనాలు, పంట సాగు, పైప్లైన్లు ఇతర నిర్మాణాలు, ఏర్పాట్లపై పూర్తి వివరాలతో నివేదిక అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి. రాములు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### నీతి ఆయోగ్ కింద చేపట్టిన పనులను

# సమర్థవంతంగా నిర్వహించాలి

**- ఎన్.ఐ.డి.సి. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా డైరెక్టర్**

**సెంట్రల్ ప్రభారి రజత్ కుమార్**

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆకాంక్షత (ఎక్స్ప్రెషనల్) కార్యక్రమంలో భాగంగా నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో 2018 నుండి 6 అంశాలపై జిల్లాలో వివిధ



కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యం, పోషకాలు, వ్యవసాయ సాగునీరు, నైపుణ్యత అభివృద్ధి, ఆర్థిక సహకారం, విద్య, వైద్యం అంశాలపై ప్రత్యేక కార్యచరణ రూపొందించి ప్రణాళికాబద్ధంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నీతి ఆయోగ్ ద్వారా మంజూరైన 3 కోట్ల రూపాయల నిధులతో జిల్లాలోని 279 అంగన్వాడీ కేంద్రాల భవనాలకు రంగులు, పిల్లలను ఆహ్లాదపరిచే విధంగా బొమ్మలు వేయించడం, త్రాగునీరు, మూత్రశాలలు, న్యూట్రి గార్డెన్, విద్యుత్ సరఫరా, చిన్నారులకు ఆట వస్తువులు, పాఠశాల అభివృద్ధి పనులు, మినీ అంగన్వాడి కేంద్రాల నిర్మాణ పనులు వంటివి చేపట్టడం జరిగిందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లల సంక్షేమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు, పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు, మండల సమాఖ్య భవనాల నిర్మాణం, బల్క్ మిల్క్ సెంటర్, కుట్టు శిక్షణ కేంద్రాలు, డైరీ మిల్క్ సెంటర్, జంతు జనన నియంత్రణ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. నీతి ఆయోగ్ పథకం క్రింద జిల్లాకు మంజూరైన పనులను అధికారుల సమన్వయంతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, విద్యాశాఖ అధికారి, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### బాల్య వివాహాలను

# ప్రోత్సహిస్తే కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

మొదటి పేజీ తరువాయి..

బాల్య వివాహాలపై సమాచారం అందిన వెంటనే అధికారులు స్పందించాలని, పోలీసు శాఖ అధికారులకు పూర్తి సహకారం అందించాలని అన్నారు. బాల్య వివాహాలకు నియంత్రించేందుకు గ్రామ పంచాయతీలలో తీర్మానాలు చేయాలన్నారు. బాల కార్మిక






వ్యవస్థ రూపుమాపేందుకు చర్యలు చేపట్టాలని, బాలలను పనిలో పెట్టుకునే యజమానులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. బాల కార్మిక వ్యవస్థ బాలల శారీరక, మానసిక జీవన విధానంపై అధిక ప్రభావం చూపుతుందన్నారు. ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ వంటి కార్యక్రమాల తరహాలో బాల కార్మికులకు విముక్తి కలిగించేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించలాన్నారు. బాలలచే భిక్షాటనను అరికట్టాలని, బాలలకు రక్షణ కల్పించే 1098 టోల్ ఫ్రీ నెంబర్ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఎస్పి గంగారెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డీఈవో రవీందర్ రెడ్డి, సంక్షేమ శాఖల అధికారులు, సిడబ్ల్యుసి సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

### మంచిర్యాల జిల్లా లోని

# రౌడీషీటర్స్ కి కౌన్సిలింగ్

**- రౌడీ షీట్ ఉన్న ప్రతి ఒక్కరిపై ప్రత్యేకంగా నిఘా**

**-పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్**

మొదటి పేజీ తరువాయి..



కొంత డబ్బు లభిస్తుందేమో కానీ,అది శాశ్వతమైనది కాదు అన్నారు.రౌడీ షీటర్ల ను ప్రతిరోజు పోలీస్ స్టేషన్ పిలిపించవచ్చు,రాత్రి,పగలు సమయంలో మీ ఇండ్లను సందర్శించి, మిమ్మల్ని చెక్ చేయడం జరుగుతుందన్నారు.మీపై ఒక ప్రత్యేక టీం చేత నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది మీ కదలికలని,మీ ఫోన్ నెంబర్లని సాంకేతిక ఆధారంగా ఎవరితో మాట్లాడుతున్నారు,ఏం మాట్లాడుతున్నారనేది,ఏం చేస్తునరనే పూర్తిస్థాయిలో పోలీస్ సర్వ లెన్స్ లోమిమ్మల్ని గమనిస్తూ ఉంటాం అన్నారు.మిమ్మల్ని ఎవరైనా ప్రలోభ పెట్టిన మీకేం కాకుండా మేము చూసుకుంటామని ధైర్యం చెప్పి ఎలాంటి నేరాలు పాల్పడకూడదు అని అన్నారు.సాంకేతిక పరిజ్ఞానం,శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులలో ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది కావున ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.లా అండ్ ఆర్డర్ సమస్య కలిగించిన,ప్రజలను భయపెట్టడం,ఆస్తుల ధ్వంసం వంటి చట్ట విరుద్ధ పనులకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.హత్య నేరాలకు పాల్పడిన కేసులలో నిందితులకు జీవిత ఖైదు పడే విధంగా కృషి చేయాలని అధికారులు ఆదేశించారు.కొంతమంది తమ ఫ్రెండ్స్ ను కొట్టారని,కొంతమంది మెప్పు కోసం,డబ్బుల కోసం జల్సాలకి, మత్తు పదార్థాలకు అలవాటు పడి గొడవలకు,నేరాలకు పాల్పడుతున్నారు, చట్టాన్ని చేతులకు తీసుకొంటున్నారు,అది చట్టరీత్యా నేరం స్నేహితులు,ఇతరుల కోసం చట్ట వ్యతిరేకమైన కార్యాకలపాలకు పాల్పడి కేసులు నమోదు అయి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు అని అన్నారు.ఏదైనా సమస్య ఉన్న,అపాయం ఉన్న,ఎవరైనా దాడులకు పాల్పడిన,ఇబ్బంది కి గురి చేసిన పోలీస్ వారిని సంప్రదించాలని,డయాల్ 100కి కాల్ చేయాలని సూచించారు.వెంటనే పోలీస్ స్పందిస్తారు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన లక్ష్యంగా స్పష్టమైన ఆదేశాలు జారి చేయడం జరిగింది దానికి అనుగుణంగా గంజాయి నిర్మూలనపై పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా గంజాయి అమ్మిన,కొని సరఫరా చేసిన,అక్రమ రవాణా చేసిన,తాగిన,నిల్వ ఉంచిన చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుంది.పిడి యాక్ట్ అమలు చేస్తమన్నారు.నేటి నుండి రౌడీ షీటర్స్ ఉన్న వారు ఎలాంటి నేరాలకు పాల్పడిన చట్టపరమైన చర్యలతో పాటు పిడి యాక్ట్ అమలు చేస్తామని,చట్టప్రకారం రామగుండము పోలీస్ కమీషనరేట్ నుండి బహిష్కరణ,ఆస్తుల జాప్తుకు అనుమతులు తీసుకోని చర్యలు చేపట్టడం జరుగుతుంది అన్నారు.నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని,ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు.గత పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తన కలిగి ఉండి పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని సీపీ అన్నారు.సోషల్ మీడియా వేదికగా మత ఘర్షణల కలిగేలాగా,లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించే వారిపై,మతాలను, కులాలను,ఒకరినొకరు కించపరుస్తూ గాని,లేనిపోని అబద్ధపు పుకార్లను సృష్టించె వారిపై 24ఠ7 నిరంతరం రామగుండము పోలీస్ కమీషనరేట్లో సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్ (ఎస్ఎంటీసి )ద్వారా సోషల్ మీడియా పోస్ట్ లపై సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా ఉంటుందని అన్నారు.గంజాయి,పిడిఎస్ రైస్,నకిలీ విత్తనాలు,గుట్కా,ఆర్గనైజ్డ్ క్రైమ్ పాల్పడినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోడం జరుగుతుందని అన్నారు.దానిలో భాగంగా అసంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న రెండు లాడ్జిలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్ ఐపీఎస్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు,బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు,మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు,మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్, లక్షెట్టి పేట్ సీఐ నరేందర్,చెన్నూర్ టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్,మందమర్రి సీఐ శశిదర్ రెడ్డి,బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య, బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జాలోద్దీన్,మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల జోన్ ఎస్ఐలు,తదితరులు పాల్గొన్నారు.

# బాలశక్తి కార్యక్రమాన్ని మరింత పకడ్బందీగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

బాలశక్తి కార్యక్రమాన్ని మరింత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లాలో ప్రత్యేకంగా విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన బాలశక్తి కార్యక్రమ అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాల శక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులలో ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా రోజువారి బ్యాంకింగ్ కార్యకలాపాలు, బ్యాంకులు పౌరులకు అందించు సేవలను గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులందరికీ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు వైద్య శిబిరాలను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. మానసిక, శారీరక ఆరోగ్యం ఆవశ్యకతపై వివరించాలన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించాలన్నారు ఆదేశించారు.అంతకముందు చెకుముకి సైన్స్ సంబురాల పోస్టర్ ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ , అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ రవీందర్ రెడ్డి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, డిఆర్డిఓ విజయలక్ష్మి, వైద్యాధికారులు శ్రీనివాస్, సౌమ్య, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## జోనల్ లెవెల్ కరాటే పోటీలో ప్రతిభ కనబరిచిన మోడల్ పాఠశాల విద్యార్థి



**మందమర్రి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్.**

జోనల్ లెవెల్ కరాటే పోటీలలో పాల్గొని పట్టణంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థి చెవుల సనిత్ ప్రతిభ కనబరచారని పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని వారు సూచించారు. 68 వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల నస్పూర్ లో నిర్వహించిన కరాటే పోటీల్లో అండర్ 17 బాలుర-62 కిలోల విభాగంలో ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చెవుల సనిత్ పాల్గొని ప్రథమ బహుమతి సాధించడం హర్షనీయమని అన్నారు. త్వరలో పెద్దపెల్లి జిల్లా గోదావరిఖనిలో జరగబోయే 68 వ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల సెలక్షన్స్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ని ప్రోత్సహించిన కోచ్ రంగు శ్రీనివాస్ ని, ప్రిన్సిపాల్, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించిన నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు

**నిర్మల్ అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు మరియు



ఉపాధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన సోమ భీమా రెడ్డి, ఈటెల శ్రీనివాస్,లు నిర్మల్ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించడం జరిగింది.
త్వరలో ప్రారంభమయ్యే వడ్ల కొనుగోలు కేంద్రాలలో వ్యవసాయదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోళ్లు వేగవంతం చేయాలని అడుగగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

## విద్యుత్ ఘాతంతో యువకుడు మృతి

**మందమర్రి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్.**

బట్టలు ఆరవేసే క్రమంలో కరెంట్ షాక్ కు గురై యువకుడు మృతి చెందిన ఘటన పట్టణంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని రెండవ జోన్ కి చెందిన గోగ్గుల సత్య అన్వేష్(22) సోమవారం రాత్రి స్నానం ముగించి ఇంటి ఆవరణలోని తీగపై టవల్ ఆరవేసే



క్రమంలో అట్టి తీగకు విద్యుత్ సరఫరా కావడంతో షాక్ కు గురై అక్కడే కింద వడిపోవడంతో,గమనించిన కుటుంబ సభ్యులు సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి మృతి చెందాడని నిర్ధారించారు. ఈ మేరకు మృతుని తండ్రి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ ఏ ఎస్ఐ మల్లేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కార్పొరేట్ సర్వే జిఎంకు ఏరియా జిఎం ఘన సన్మానం

**మందమర్రి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్.**

ఈ మాసంలో పదవి విరమణ పొందబోతున్న జిఎం సర్వే కార్పోరేట్ ఎం.డి జైనుల్లబద్దీన్ ను ఏరియా జిఎం దేవేందర్




ఘనంగా సన్మానించారు. మంగళవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో జిఎం అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనను కార్యాలయ సిబ్బందితో కలిసి జిఎం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణిలో పలు విభాగాల్లో సేవలందించి సంస్థ అభివృద్ధికి విశేష కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన శేష జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓ టు జిఎం రాజేశ్వర్ రెడ్డి, సీనియర్ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ పోటీలకు నిర్మల్ విద్యార్థులు

**నిర్మల్ అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

ఈనెల 23 నుంచి 25 వరకు జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల్ లో జరిగనున్న రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 17 ఇయర్స్ బాలబాలికల విభాగంలో నిర్మల్ కు చెందిన క్రీడాకారులు ఎంపిక కావడం హర్షనీయం. బాలికల విభాగం లో పూనమ్ చౌదరి 50 కిలోల విభాగం, 58 కిలోల విభాగంలో సుకన్య, బాలుర 50 కేజీల విభాగంలో శ్రీహాన్ ఎంపిక కావడం జరిగింది. ఎంపిక పట్ల కోచ్ అమ్ముల భూషణ్ ఇన్స్ట్రక్టర్లు చిరంజీవి,వంశీ సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ సంబంధిత పాఠశాలకు చెందిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది , తల్లిదండ్రులు అభినందించారు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ పోటీలలో రాణించాలని ఆకాంక్షించారు.




## పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**భైంసా రూరల్,అక్టోబర్ 22,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలము వానల్ పాడ్ గ్రామములో నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల,భైంసా డివిజన్ ఏఎస్పి అవినాష్ ఆదేశాల మేరకు భైంసా రూరల్ సీఐ నైలు ఆధ్వర్యములో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.సరైన ధ్రువపత్రాలు లేని 72




ద్వీచక్ర వాహనాలు,02 ఫోర్ వీలర్ వాహనాలను అదుపులోకి తీసుకోవడం జరిగింది.అనంతరం సమావేశంలో సీఐ నైలు మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాల్ని పాటిస్తూ వాహనాలు జాగ్రత్తగా నడపాలని,గుర్తు తెలియని వ్యక్తుల గురించి,గుర్తు తెలియని వాహనాల గురించి పోలీసులకు సమాచారము ఇవ్వాలని,అలాగే సైబర్ క్రైమ్ నేరాల అవగాహన,సమాజం పట్ల ప్రజల బాధ్యత గురించి వివరించారు.

## కేజీబీవీలలో గల (16) ఉపాధ్యాయ ఖాళీలను అర్హులైన అభ్యర్థినులతో భర్తీ

**నిర్మల్ అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలోని కేజీబీవీ లలోగల 31 ఖాళీలలో 16 ఖాళీలను కలెక్టర్ అనుమతితో భర్తీ చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి డా. ఏ. రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.తొమ్మిది మంది పిజీసిఆర్టిలు, ఆరుగురు సిఆర్టిలు, యూఆర్ఎస్‌లో ఒక సిఆర్టి మొత్తం (16) ఖాళీలు భర్తీ అయ్యాయని, వీరంతా ఈరోజు ఆయా కేజీబీవీలలో జాయిన్ కూడా అయ్యారని ఆయన తెలియజేశారు. వీరందరూ చక్కగా పనిచేసి, కేజీబీవీలకు గుర్తింపు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు.



సూర్య



# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్..

## - పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) లో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**నిర్మల్ అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) లో భాగంగా జిల్లా ఎస్పి డా .జి.జానకి షర్మిల ఐపిఎస్ ఆదేశాలతో అవినాష్ కుమార్ ఐపిఎస్ ఆద్వర్యం లో భైంసా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గోపీనాథ్ ఈ రోజు భైంసా పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.అందులో స్కూల్ విద్యార్థులకు పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాంకేతిక వినియోగం, షి టీం, భరోసా, సైబర్ సెక్యూరిటీ, ఆంటీ నార్కోటిక్ డ్రగ్, డాగ్ స్క్వాడ్ విభాగాల విధులు, ప్రజల రక్షణ లో పోలీసుల సేవలు, పోలీసులు చేసిన ప్రతిభ, త్యాగాలు మొదలగునవి విషయాలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ లో పని చేసేటటువంటి ప్రతి ఒక్క సిబ్బంది విధుల గురించి క్షుణ్ణంగా విద్యార్థులకు వివరించడం జరిగింది. బాధితులు పోలీస్ స్టేషన్ కి వెళ్తే న్యాయం జరుగుతుంది అనే నమ్మకంతో రావాలి, వచ్చి ఎలా కంప్లయింట్ ఎలా ఇవ్వాలి, వారు కంప్లైంట్ ఇచ్చిన తర్వాత ఏఏ సిబ్బంది ఏవిధంగా పని చేస్తారు, ఏ శాఖ సిబ్బంది ఎలా విచారణ జరుపుతారో వివరించారు. కొన్ని పరికరాల




పనితీరు ప్రాక్టికల్ గా చూపించటం జరిగింది.డైల్ 100 గురుంచి, బాధితులు కాల్ చేయాలి అది ఎలా పని చేస్తుంది, బాధితుల వద్దకి విధుల్లో ఉన్న పోలీసులు ఎలా చేరుకుంటారు అనే విషయాలపై క్షుణ్ణంగా వివరించటం జరిగింది.పిమ్మట పోలీసుల విధుల గురించి విద్యార్డులు అడిగిన ప్రశ్నలకి సమాధానాలు చెప్పటంతోపాటు ప్రాక్టికల్ గా చూపించారు. పాల్గొన్న విద్యార్థులు మరియు యాజమాన్యం వారు ఈ ఓపెన్ హౌస్ నిర్వహించిన పోలిస్ సిబ్బంది కి కృతజ్ఞతలు తెలియజేసారు.

---

### విద్యార్థులకు నాణ్యమైన

# విద్యాబోధన చేయాలి

### - ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అన్నారు. మంగళవారం రోజున జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు, తరగతి గదులు, పాఠశాల ఆవరణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి, మరమ్మత్తు పనులను చేపట్టి విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా



కృషి చేయాలని తెలిపారు. పాఠశాల అభివృద్ధిలో భాగంగా చేపట్టిన పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రిసెప్షన్ కౌంటర్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, రికార్డులు మరియు ఆస్పత్రిలో వివిధ వార్డులు సందర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. అవసరమైన మందుల నిలువలను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. ఆస్పత్రిలోని రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్న తీరు, ఆస్పత్రిలో చేరినప్పటి నుండి ఇప్పటివరకు ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని డయాలసిస్ సెంటర్ ను పరిశీలించారు. మరియు మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు, చైర్ పర్సన్ జక్కుల శ్వేత లతో మునిసిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి



పనులపై సమీక్ష నిర్వహించారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, త్రాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి పనుల కార్యాచరణ సమర్ధవంతంగా అమలు చేసే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### అభయపై అత్యాచారం చేసి చంపిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి- ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్

**బెల్లంపల్లి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

కలకత్తాలో జూనియర్ డాక్టర్ అభయపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుణ్ణి కఠినంగా శిక్షించాలని ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా (కాంటా చౌరస్తా) వద్ద బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.సిబిఐ,నిందితులను గుర్తించడంలో జాప్యాన్ని నిరసించాలని పిలుపునిచ్చారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎఫ్టీయూ జాతీయ కమిటీ పిలుపుమేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వ్యతిరేకంగా నిరసన తెలియజేశామన్నారు. అభయకు న్యాయం కోసం డబ్ల్యూడిజేడిఎఫ్ పిలుపుకు సంఘీభావంగా జాతీయ కమిటీ ప్రకటించిందని తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో మహిళలు ఉన్నత విద్యల కోసం నగరాలకు వెళ్లి చదివే పరిస్థితి లేకుండా భయానక వాతావరణన్ని దుర్మార్గులు సృష్టిస్తున్నారని అన్నారు. జునియర్ డాక్టర్ అభయ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలకత్తాలాంటి పట్టణంలో ఒక ఉన్నత విద్య అభ్యసించే మహిళలకే రక్షణ లేకపోతే ఇక దేశంలో సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాతృదేవోభవ అంటూ మాతృమూర్తి లాంటి అభయను అంతం చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించి, మరోసారి ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చూడాలని ఆయన కోరారు. అశ్లీల సాహిత్యం, బూతు సినిమాలను నిషేధించియువతను తప్పుడు ఆలోచనల ప్రభావం నుండి పాలకులు కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళా ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ ఈ విషయంలో కఠినంగా నిర్ణయం తీసుకొని, మహిళల జోలికి రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చట్టాలలో ఉన్న లొసుగుల వల్ల నేరస్తులు తప్పించుకుంటున్నారని,కేంద్రం ప్రభుత్వంలో ఉన్న కొందరి అండదండలు ఇలాంటి వారికి అందుతున్నాయని,అది విచారకరమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు వెంకటి,కృష్ణవేణి,సునీత,దేవమ్మ,బుచ్చమ్మ,కుమార్,లక్ష్మి, అమృత,తదితరులు పాల్గొన్నారు.




---


### మా మంచి మంచిర్యాల'

# బోర్డు మా వద్దే ఉంది

### -మంచిర్యాల మున్సిపల్ చైర్మన్

**మంచిర్యాల టౌన్, అక్టోబర్ 22,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంచిర్యాల,నస్పూర్ మున్సిపల్ చైర్మన్‌లు రావుల ఉప్పులయ్యా, వేణు, వైస్ చైర్మన్ సల్ల మహేష్, పీసీసీ ప్రధాన చిట్ల సత్యనారాయణ మాట్లాడాతూ మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు తన కుమారుడు నడిపెల్లి విజిత్ రావును ఎమ్మెల్యే చేయాలని పగటి కలలు కంటున్నారని కాంగ్రెస్ నేతలు ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో ప్రజలు దివాకర్ రావును ఓడించినప్పటికి ఆయనలో పరివర్తన రావడం లేదని విమర్శించారు.అభివృద్ధి,సంక్షేమం దిశగా ఎమ్మెల్యే కృషి చేస్తుంటే విమర్శలు చేయడం పనిగా పెట్టుకున్నాడని ధ్వజమెత్తారు.నీకు ఏడూ పదుల వయసు వచ్చింది రాజకీయాలకు స్వస్తి పలికడం మంచిదని హితవు పలికారు.నీ కొడుకు రాజకీయాలకు పనికి రాడని ఏదైనా వ్యాపారం చేయించుకోవాలని సూచించారు.తండ్రి, కొడుకుకు బీఆరెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇవ్వదని అన్నారు.ఐబీ చౌరస్తా లోని 'మంచి మంచిర్యాల 'బోర్డును ఎవరు ఎత్తుకుపోలేదని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో భద్రంగా ఉందని చైర్మన్ ఉప్పలయ్య తెలిపారు.మాతా శిశు ఆసుపత్రి నిర్మాణం సందర్భంగా బోర్డు దెబ్బతింటుందనే ఉద్దేశ్యంతో ముందు జాగ్రత్తగా మున్సిపల్ కార్యాలయం కు తరలించామని చెప్పారు.కమీషనర్ కు సమాచారం లోపం వల్ల తెలియదని చెప్పాడని అన్నారు.ఈ విషయాన్ని కూడా రాద్ధాంతం చేసి రాజకీయం చేయాలని చూడడం శోచనీయమన్నారు.ఇష్టానుసారంగా విమర్శలు చేసి కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దని అన్నారు.



గంగాపూర్ గ్రామంలో

## వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యాధికారులు

**కడెం,అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :**



కడెం మండలంలోని గంగాపూర్ గ్రామంలో అసంక్రమణిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందని వైద్యాధికారులు తెలిపారు. నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ లో భాగంగా క్యాన్సర్ వంటి వ్యాధులకు సంబంధించిన పరీక్షలను నిర్వహించామన్నారు . పరీక్షలు నిర్వహించిన అనంతరం 17 మంది బిపి తో బాధపడుతున్న వారిని, డయాబెటిక్ తో బాధపడుతున్న 8 మందిని, అదేవిధంగా జ్వరంతో బాధపడుతున్న ఆరుగురిని గుర్తించి చికిత్స నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కడెంనకు రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు. ఆరోగ్యం, విద్య గురించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి తెలియజేశారు. అనంతరం గంగాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ సహకారంతో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి. వేణు గోపాల్ , బ్లెస్సి రత్న, కొమురయ్య, శశి కళ, చంద్ర కళ, మమత, తదితరులు పాల్గొన్నారు.

### ఆదివాసీల ఆరాధ్య దైవం కుమ్రం భీం - కడెం కాంగ్రెస్ నాయకులు

**కడెం,అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు కొమురం భీమ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆది వాసుల ఆరాధ్య దైవం కొమురం భీం అని అన్నారు. నిజాం కాలం లో కొమురం భీమ్ చేసిన పోరాటం, అదే



విధంగా జల్ జంగిల్ జమీన్ అనే నినాదం తో పోరాట స్ఫూర్తి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొద్దుటూరి సతీష్ రెడ్డి, మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్ , కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రమేష్ వర్మ , జిల్లా నాయకులు శాంతాన్ రెడ్డి, మండల నాయకులు ముస్కు రాజు, రమేష్ , సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రెంకల శ్రీనివాస్, రహీమ్ , బొడ్డు గంగన్న , లక్ష్మన్, కమలాకర్, దుర్గం రాజేష్ , వెంకటి రాజేశ్వర్ , లచ్చన్న , గంగన్న, బ్రహ్మ చారి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

### గామానికి రోడ్డు లేక తీవ్ర అవస్థలు

**నేరడిగొండ, అక్టోబర్ 20,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వాలు పాలకులు మారిన గాజిలీ గ్రామం రూపురేఖలు మారలేవని గాజిలి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గాజిలి గ్రామం గోండు గిరిజన మారుమూల గ్రామంలో 55ఇండ్లు సుమారు 250 జనాభా కలిగి ఉందని గ్రామస్తులు తెలిపారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు ఈ గ్రామానికి రాకపోకలకు నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. చిన్న పాటి వర్షానికి కడెంవాగుతో రాకపోకలు పూర్తిగా ఉండవని,జ్వరాలు వస్తే ఆస్పత్రికి వెళ్ళటానికి రోడ్డు సౌకర్యం లేదని తెలిపారు. గాజిలీ గ్రామం నుండి కోకస్ మనూర్ గ్రామము వరకు మూడు కిలోమీటర్ల రోడ్డు వేయాలని అధికారులను కోరుచున్నారు. ప్రతి సంవత్సరం వర్షానికి కోతకు గురైన మట్టి రోడ్లు తాత్కాలిక మరమ్మతులు చేపట్టిన కష్టాలు తప్పడంలేదు. ఇప్పటికైనా నాయకులు ఉన్నతాధికారులు గాజిలి గ్రామం బాధలను చూసి సౌకర్యాలు కలిగించాలని కోరుతున్నారు.

సింగరేణి భవిష్యత్తు

## నూతన ఉద్యోగుల పైన ఉంది

**శ్రీరాంపూర్, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**



శ్రీరాంపూర్ ఏరియాలో కారుణ్య నియామకలలో భాగంగా, నియామకం పొందిన 20 మంది యువతీ యువకులకు, ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి మంగళవారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ కారుణ్య నియమకాలు చేపడుతూ, ఎంతో మందికి ఉపాధి కల్పిస్తుందని దక్షిణ భారతదేశంలోనే సింగరేణి సంస్థ దేశానికే తలమానికంగా ఉందని అన్నారు. ఉద్యోగులందరూ తమ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ, క్రమశిక్షణతో ఉద్యోగము చేసుకోవాలని, సింగరేణిని లాభాల బాటలో తీసుకురావడానికి కృషి చేయాలని, అన్నారు. ఉద్యోగంలో నైపుణ్యాన్ని పొంది ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, సీనియర్ ఉద్యోగుల సలహాలు, సూచనలు, తీసుకుని, ప్రమాద రహిత సింగరేణిగా చేయాలని కోరారు. ఇప్పటివరకు శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో 3498 కారుణ్య నియామక పత్రాలు జారి చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం సత్యనారాయణ, ఏఐటిసి బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వర్షా వాస్ ముగింపు కరపత్రాల విడుదల

**వాంకిడి అక్టోబర్ 22.సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి మండల కేంద్రంలోని జెత్వాన్ బుద్ద విహార్‌లో ఈనెల 25న వర్షవస్ ముగింపు కార్యక్రమానికి సంబంధించిన



కరపత్రాలను మంగళవారం విడుదల చేశారు. వర్షవాస్ కార్యక్రమం ముగింపు సందర్భంగా నిర్వహించనున్న నాటిక డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జీవిత చరిత్ర ఆశయం లక్ష్యం ఈ నాటకం యందు ప్రదర్శించ బడును. కావున ఇట్టి కార్యక్రమానికి భారీ ఎత్తున వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జైరాం, ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్, ఉపాధ్యక్షులు అశోక్ మహెల్కర్, హంసరాజ్,సమాజ పెద్దలు విలాస్, రాజేంద్ర ప్రసాద్ వర్షవాస్ కమిటీ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, శివాజీ, విఠల్, రాకేష్, చంద్రమని,పాండు, శ్యామ్ రావు ,తుకుడు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా బీసీ జాగృతి సేన

### అధికార ప్రతినిధిగా దండేవేని శ్రీధర్

**జన్నారం, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా బీసీ జాగృతి సేన అధికార ప్రతినిధిగా దండేవేణి శ్రీధర్ నియామకమయ్యారు. జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, రాష్ట్ర బీసీ జాగృతి సేన ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్, ఉత్తర తెలంగాణ జోన్ పరిధి ఇన్చార్జి జంగం సంతోష్ కుమార్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల రమేష్ గౌడ్ ల సమక్షంలో దండేవేని శ్రీధర్ ను నియమిస్తూ నియామక పత్రం అందుకున్నట్లు శ్రీధర్ తెలిపారు.



జిల్లా కలెక్టర్ రాజర్షి షాను

## కలిసిన పొన్న గ్రామస్తులు



**సిరికొండ అక్టోబర్ 22 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల లోని సుంకిడి గ్రామంలో ప్రకటించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలిసి పొన్న గ్రామస్తులు గ్రామ సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు పొన్న ఎక్స్ రోడ్ నుంచి పొన్న గ్రామ దగ్గర వర్షాలతో బ్రిడ్జ్ తెగిపోవడంతో గ్రామస్తులకు ఇబ్బందీ లేకుండా చూడాలని విన్నవించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బగునూరే మాధవ్ పటేల్, అత్రి సంజీవ్, జంగు కిషన్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

### జీవో నెంబర్ 29 వెంటనే రద్దు చేయాలి - లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్

**నేరడిగొండ అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**



జీఓ నంబర్-29 వలన గ్రూప్-1 నోటిఫికేషన్ లో ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్యాయం చేస్తూ ఓసి లకు లబ్ధి చేకూర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 29 తీసుకువచ్చారని గిరిజన లంబాడి ఐక్యవేదిక ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ అన్నారు. మంగళవారం రోజున జిల్లా లైవ్ అధ్యక్షులు మహేందర్ జధవ్ విలేకరులతో మాట్లాడుతూ ఓసి వర్గాలకు లబ్ధి పొందేల 29 జీవోను తీసుకొచ్చి అణగారిన పిల్లల పొట్ట కొట్టడానికి తెరలేపారని ఈ జీవోలు రద్దు అయ్యే వరకు పోరాటాలే సరైన మార్గం అని అన్నారు.కాంగ్రెస్ పాలన వారి స్వప్రయోజనాలే పరమవాదిగా వారి సామాజిక వర్గానికి చెందిన అందరూ కలిసి తమ వర్గాల పిల్లల భవిష్యత్తు కోసం జీవో తీసుకువచ్చరని,అనుమానం వ్యక్తం చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ బిడ్డల భవిష్యత్ మీద దెబ్బవేసిన రెడ్డి పాలకులకు వ్యతిరేకంగా మాట్లాడని ఎస్సీ ఎస్టీ బీసీ ఎంపీలు ఎమ్మెల్యేలు ఎటుమాయం అయిపోయారు అని మండిపడ్డారు.వెంటనే జీవో నెంబర్ 29 రద్దు చేసి పాత జీవో ప్రకారమే గ్రూప్ 1 ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.జీవో నెంబర్ 29 రద్దు చేయానియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడతాయని,ఎస్సీ ఎస్టీ బీసీ మంత్రులు ఇప్పటికైనా నోరు మెదపాలని డిమాండ్ చేశారు.

### అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు - ముజాఫర్ అలీ ఖాన్

**జన్నారం, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :**

గత పది సంవత్సరాల్లో జరగని అభివృద్ధి 9 నెలల్లోనే ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఎంతో అభివృద్ధి చేశారని, అభివృద్ధిని చూసి ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్ అన్నారు. మంగళవారం జన్నారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ముజాఫర్ అలీ ఖాన్ మాట్లాడుతూ కొందరు పని గట్టుకొని ప్రచారం చేస్తున్నారని అలాంటి వారి మాటలు పట్టించుకోబోమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని ఐదు సంవత్సరాల కాలంలో మండలంలో కని విని ఎరుగని రీతిలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. అలాగే త్వరలోనే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా మండల నాయకులు మచ్చ శంకరయ్య, ముత్యం రాజన్న, మామిడిపల్లి ఇందయ్య, దుర్గం లక్ష్మీనారాయణ, దుమాల్ల రమేష్, ముత్యం సతీష్, లక్ష్మి, లావణ్య, రజాక్, తదితరులు ఉన్నారు.



సూర్య



## సలాం పోలీస్.. మీరు లేని వ్యవస్థను ఊహించలేం



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

పోలీసులు లేని వ్యవస్థను ఊహించలేమని, వారి సేవలకు విలువ కట్టలేమని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాది డా. రాజలింగు మోతె అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సలాం.. పోలీస్ అను వాల్ స్టిక్కర్ ను సూపర్ బజార్ ఏరియాలో మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ... కుటుంబాన్ని, పండగలను సైతం త్యదించి ప్రజల కోసం పనిచేసే పోలీసుల సేవలు అనిర్వచనీయమన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వచ్చినప్పుడు, ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా వెనకడుగు వేయని ధీరులు పోలీసులని అన్నారు. ప్రజల రక్షణ కోసం పనిచేస్తూ విధి నిర్వహణలో ఎందరో అమరులైన సంఘటనలు ఉన్నాయని అన్నారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడడమే లక్ష్యంగా పోలీసులు విధులు నిర్వహిస్తారన్నారు. ప్రజల మానప్రాణాలను కాపాడడంలో వారి సేవలు అభినందనీయమన్నారు,వారి త్యాగఫలమే..మన సంతోష జీవనమని, ప్రజాస్వామ్యం, సమాజ పరిరక్షణ కోసం నిరంతరం పోరాడి ప్రాణాలు కోల్పోయిన పోలీసుల త్యాగాలను స్మరించుకుందామన్నారు, కార్యక్రమంలో సంఘం సభ్యులు బాబురావు, క్రాంతి కుమార్, లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి భూములపై కన్నేసిన కౌన్సిలర్ భర్త

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ లోని జయశంకర్ విగ్రహం వద్ద సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆఫీసు పక్కన గల సింగరేణి స్థలంపై 22వ కౌన్సిలర్ భర్త గత రెండు మూడు సంవత్సరాలుగా కన్నేసి గతంలోనూ కబ్జా కొరకు ఫోల్స్ పాతగా గ్రహించిన సింగరేణి యాజమాన్యం వెంటనే ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేయడం జరిగింది, కానీ తాజాగా మళ్లీ ఖాళీ స్థలంలో చుట్టుపక్కల ప్రజలు, కార్మికులు అడుగుతున్నారని సాకుగా చూపుతూ రోడ్డు వేయిస్తామని చెబుతూ పెద్ద చెట్లను కూల్చివేయడంతో అవి కంపెనీకి చెందిన సెప్టిక్ ట్యాంక్ పై పగిలి ధ్వంసం అయినది. మరోవైపు యూనియన్ ఆఫీసు పక్కన ఉండడంతో యూనియన్ పై బురదజల్లేలా మాట్లాడడం సరైనది కాదని గతంలోనూ ఆయన ఒక యూనియన్‌కు మద్దతుగా ప్రచారం చేసిన సంగతి గుర్తుంచుకోవాలని, ఒక సిద్ధాంతం అనేది లేకుండా గెలిచిన పార్టీలలో తిరుగుతూ కార్మిక సంఘాన్ని తక్కువ చేసి మాట్లాడితే ఊరుకునే సమస్య లేదని హెచ్చరిస్తున్నాము. యాజమాన్యం సింగరేణి స్థలాల చుట్టూ ఫెన్సింగ్ వేసి కాపాడాలని సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నాము.సింగరేణి యాజమాన్యం మున్సిపాలిటీకి ప్రతి సంవత్సరం పన్నులు కడుతున్నందున కూడా ఎలాంటి అభివృద్ధి చర్యలు చేయడం లేదని పైగా యాజమాన్యంతోనే పారిశుద్ధ్య పనులు లైటింగ్ లాంటి పనులు చేయించుకుంటున్నారని,సింగరేణి స్థలాల్లో ఉంటున్న రిటైర్డ్ కార్మికులకు ఎవరి కోటరు వారికిచ్చే సొంతింటి కలను నెరవేర్చే విధంగా ప్రజా ప్రతినిధులు ప్రయత్నాలు చేయాలి కానీ ప్రజా ప్రతినిధుల పేరు చెప్పుతూ సింగరేణి స్థలాలను కబ్జా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నాం. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వామపక్ష పార్టీగా మరియు యూనియన్ గా కూడా మద్దతు తెలిపి అధికారంలోకి తెచ్చుకున్నామని ఇలా అధికార పార్టీ పేరు చెప్పి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న వ్యక్తిపై పార్టీ పరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. వెంకట స్వామి, ఉపాధ్యక్షులు వి. ఐలయ్య, ఆర్గనైజర్ ఎన్. శ్రీధర్



## ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు



**లోకేశ్వరం,అక్టోబర్ 22,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలం జోహార్ పూర్ గ్రామంలో మంగళవారం నాయక్ పోడ్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివాసి ముద్దుబిడ్డ కొమరం భీమ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పలువురు సభ్యులు కొమరం భీం ఆదివాసులకు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కే.భోజన్న,సుధన్, పోతన్న,సాయి,మల్కన్న,భీమన్న, లక్ష్మణ్,సాయిలు,దశరథ్,భీమన్న, లక్ష్మణ్,శివకుమార్,రిశ్వంత్ కామెడీ గంగన్న,తదితరులు ఉన్నారు.

మహారాష్ట్ర నుండి వరంగల్ కు తరలిస్తున్న బెల్లం పట్టివేత..

## 5 లక్షల బెల్లం, ఐచర్ ఐచర్ వ్యాన్ సీజ్

**సిర్పూర్-టి,అక్టోబర్22, సూర్య మేజర్ న్యూస్:**

మహారాష్ట్ర నుండి వరంగల్ కు ఐచర్ వ్యాన్లో అక్రమంగా తరలిస్తున్న బెల్లం, వాహనాన్ని మంగళవారం సాయంత్రం సిర్పూర్ ఎస్సై పట్టుకొని కేసు నమోదు చేశారు, ఈ సందర్భంగా ఎస్ఐ




మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం వరకు మండలంలోని వెంకటరావుపేట సమీపంలో ఐచర్ వ్యాన్లు (ఎంహెచ్ 40 సిటీ 2503) అక్రమంగా తరలిస్తున్న 11 టన్నుల బెల్లాన్ని పట్టుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై కమలాకర్ తెలిపారు. పట్టుకున్న బెల్లం విలువ ఐదు లక్షల 50 వేలు వెలువదిగా ఆయన పేర్కొన్నారు. అక్రమ రవాణాలకు పాల్పడితే ఎలాంటి వాడిని ఉపేక్షించేది లేదని ఎస్ఐ హెచ్చరించాడు.ఇద్దరిపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

## మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**భైంసా టౌన్,అక్టోబర్ 22,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని జీపీల్ డిగ్రీ కళాశాలలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్తర తెలంగాణ ఇన్చార్జి చైర్మన్ డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ యువత మత్తు పానీయాలకు బానిసలు అవుతున్నారని,సిగరెట్, గంజాయి,గుట్కా, తంబాకు, వైన్, కొకైన్, వైట్నర్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,మత్తు పదార్థాలకు బానిసలు అయితే జీవితాలే నాశనం అవుతాయని అన్నారు.ముధోల్ తాలూకా వైస్ చైర్మన్ పెంటాజీ యువత ఎలా చెడిపోతుందో మ్యాజిక్ రూపంలో చేసి చూపించి అందరిని అబ్బురపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా డైరెక్టర్ ఠాగూర్ దత్తు సింగ్,లోకేశ్వరం మండలం చైర్మన్ పడిద సురేష్,భైంసా మండలం వైస్ చైర్మన్ టి.వెంకటేష్,కళాశాల ప్రిన్సిపాల్ పి.సంజీవ్, అధ్యాపకులు శివాజీ,గంగాధర్,శ్రీనివాస్,భోజన్న, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లి పట్టణ భరోసా బాట వాయిదా



**బెల్లంపల్లి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 23 నుండి బెల్లంపల్లి పట్టణంలో నిర్వహించాల్సిన పట్టణ భరోసా బాట కార్యక్రమం వాయిదా వేస్తున్నట్లు దళిత సంఘాల ఐక్య వేదిక నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. అనివార్య కారణాల దృష్ట్యా తప్పని సరి పరిస్థితుల్లో పట్టణ భరోసా బాట కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు కమిటీ తెలిపింది. ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామని కమిటీ పేర్కొంది. ఈ విషయాన్ని ప్రజలు దళిత ,గిరిజన సంఘాలు గ్రహించి సహకరించాలని కోరారు.

## ఈనెల 27న జరిగే జిల్లా సదస్సుకు తరలిరండి

జన్నారం, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :

ఈనెల 27న ఎమ్మార్పీఎస్, అలాగే అనుబంధ సంఘాల ఉమ్మడి జిల్లా ఆదిలాబాద్ జిల్లా సదస్సుకు ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని ఈ సదస్సుకు అధిక సంఖ్యలో తరలి రావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు



చెన్నూరి సమ్మయ్య మాదిగ కోరారు. మంగళవారం జన్నారంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుని తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని నాడు అసెంబ్లీ సాక్షిగా చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాలల ఓత్తిళ్లకు తలొగ్గి వర్గీకరణ జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను ప్రకటించడం కోసం ఈ సదస్సును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సంగం మండల అధ్యక్షులు కొండకూరి ప్రభుదాస్ మాదిగ, ప్రధాన కార్యదర్శి జంగం రవి, గౌరవాధ్యక్షులు ఇందయ్య మాదిగ, శ్రీ పెల్లి రాజేశం, మంద రాజేష్, కందుకూరి ప్రశాంత్, బచ్చల కృష్ణ, చిట్యాల వెంకటేష్, ఈర్ల గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ నుంచి

# నలుగురు విద్యార్థులు అదృశ్యం

**భైంసా టౌన్,అక్టోబర్ 22,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం నుండి చరణ్,రాకేశ్,కేశవ్,ఈశ్వర్ అనే నలుగురు విద్యార్థులు అదృశ్యమయ్యారు.విషయం తెల్సుకున్న పిల్లల తల్లిదండ్రులు పిల్లల అదృష్యనికి హాస్టల్ వార్డెన్, వాచ్ మెన్ నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తున్నారు.ఇదిలా ఉండగా విద్యార్థుల మధ్య సోమవారం రాత్రి గొడవ జరిగినట్లు అక్కడి మరో విద్యార్థి పేర్కొన్నారు.ఘటనా స్థలానికి పట్టణ సీఐ గోపీనాథ్ చేరుకొని వివరాలు సేకరించారు.



సూర్య


అభయ పై అత్యాచారం చేసి చంపిన

# దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి

## - భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి (ఐఎఫ్టియు) డి బ్రహ్మానందం

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

కలకత్తాలో జూనియర్ డాక్టర్ అభయ పై అత్యాచారం చేసి హత్య




చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ పిలుపుమేరకు రామకృష్ణాపూర్ పట్టణంలోని స్థానిక ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో మంగళవారం ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది .అభయ న్యాయం కోసం డబ్ల్యు డి జె డి ఎఫ్ పిలుపుకు సంఘీభావంగా జాతీయ కమిటీ ప్రకటించిందని ఆయన తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో మహిళలు ఉన్నత విద్యల కోసం నగరాలకు వెళ్లి చదివే పరిస్థితి లేకుండా భయానక వాతావరణన్నిదుర్మార్గులు సృష్టిస్తున్నారని ఆయన అన్నారు. జూనియర్ డాక్టర్ అభయ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము కలకత్తాలాంటి పట్టణంలో ఒక ఉన్నత విద్య అభ్యసించే మహిళలకే రక్షణ లేకపోతే ఇక దేశంలో సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాతృదేవోభవ అంటూ మాతృమూర్తి లాంటి అభయను అంతం చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించి, మరోసారి ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చూడాలని ఆయన కోరారు. అశ్లీల సాహిత్యం, బూతు సినిమాలను నిషేధించి యువతను తప్పుడు ఆలోచనల ప్రభావం నుండి పాలకులు కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళా ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ జూనియర్ డాక్టర్లకు ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని, ఈ విషయంలో కఠినంగా నిర్ణయం తీసుకొని, దుర్మార్గులు మహిళల జోలికి రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.చట్టాలలో ఉన్న లొసుగుల వల్ల నేరస్తులు తప్పించుకుంటున్నారని, కేంద్రం ప్రభుత్వంలో ఉన్న కొందరి రాజకీయ నాయకుల అండదండలు వారికి అందుతున్నాయని, అది విచారకరమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు పట్టణ అధ్యక్షులు గజ్జి మల్లేష్, నాయకులు రంజిత్, కార్తీక్, సుధాకర్ పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించండి- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నిర్మల్ పట్టణ పరిధిలోని మంజులాపూర్ లో చేపట్టిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములను కాపాడాలని, చెరువులు, కుంటలు, కాలువల హద్దులను గుర్తించాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియలో భాగంగా నీటిపారుదల, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారుల యాప్ ను కలెక్టర్ పరిశీలించి అధికారుల కీలక సూచనలు చేశారు. అధికారులు సమన్వయంతో ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ సివిఎస్ రాజు, తాహసిల్దార్ రాజు, నీటిపారుదల శాఖ ఏఈఈ మీరజ్, టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**భైంసా టౌన్,అక్టోబర్ 22,సూర్య మేజర్ న్యూస్**

ఉపాధ్యాయుల డీఏ, పీఆర్సీ, పెండింగ్ బిల్లుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయులు భైంసా ప్రభుత్వ పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నవీన్ కుమార్, సుదర్శన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిచో దశలవారీగా నిరసన కార్యక్రమాలను చేపడతామన్నారు.



## అక్రమంగా గంజాయి అమ్ముతున్న ముగ్గురు నిందితుల అరెస్టు

## - గంజాయి సేవించిన, రవాణా చేసిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవు- సర్కిల్ సిఐ కే శశిధర్ రెడ్డి

**మందమర్రి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్.**

అక్రమంగా గంజాయి రవాణా చేయడంతో పాటు విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేశామని మందమర్రి సర్కిల్ సిఐ కే శశిధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్ లోని సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గంజాయి నిందితులకు సంబంధించిన అరెస్టు వివరాలను పట్టణ



ఎస్ఐ ఎస్ రాజశేఖర్, అదనపు ఎస్ఐ ఎన్ శ్రీనివాస్ లతో కలిసి సిఐ కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అదనపు ఎస్ఐ ఎన్ శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి మంగళవారం పట్టణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, బురద గూడెం గ్రామానికి చెందిన మక్కల గంగాధర్, బండారి వరుణ్, బండారి మధుసూదన్ లు పోలీసు వాహనాన్ని చూసి పారిపోయే ప్రయత్నం చేయగా, అనుమానం రావడంతో వారిని వెంబడించిన పోలీసు సిబ్బంది వారిని పట్టుకొని, తనిఖీ చేయగా వారి వద్ద 12,500 రూపాయల విలువ గల 400 గ్రాముల గంజాయి, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని, వారిపై ఎన్డిపిఎస్ చట్టప్రకారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మక్కల గంగాధర్ పై ఇదివరకే పట్టణ పోలీస్ స్టేషన్లో రెండు కేసులు, బెల్లంపల్లి 2టౌన్ పోలీస్ స్టేషన్లో ఒక కేసు నమోదు అయ్యాయని తెలిపారు. గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, గంజాయి కొన్న సేవించిన రవాణా చేసిన విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. ఈ సందర్భంగా గంజాయి స్వాధీన పరచుకోవడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన హెడ్ కానిస్టేబుల్ రాము, కానిస్టేబుల్ లు మల్లేష్, శ్రీనివాస్ లను బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# త్యాగధనుల సేవలు మరువ లేనివి


**భైంసా రూరల్,అక్టోబర్ 22,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని చుచుంద్ ప్రాథమిక పాఠశాలలో ప్రముఖ దేశభక్తులు అష్ఫా ఖుల్లా ఖాన్,కొమురంభీంల జయంతులను పురస్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి.సురేష్ మాట్లాడుతూ మాతృభూమి పై అమితమైన ప్రేమతో భరత మాత సంకెళ్లను త్రెంచ ఇంక్విలాబ్ జిందాబాద్ అని గర్జించి బ్రిటీష్ వలస సామ్రాజ్య పాలనను విప్లవ పోరాటంతో ధిక్కరించి 27వ ఏటా ఉరికంబానికి ముద్దాడిన భరత మాత వీర పుత్రుడు అశ్ఫాఖుల్లా ఖాన్ అన్నారు.అలాగే కన్న నేలతల్లి రక్షణకై జల్,జంగల్,జమీన్ అని జంగ్ సైరన్ మోగించి నిజాం గడీలు బద్దలు కొట్టిన గొండు గండడు ఆదివాసీల పోరాట యోధుడు కొమురం భీమ్ ల జీవితాలు అందరికీ ఆదర్శనీయమని, విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణపతి,పండరి,జి.రాజేశ్వర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొమురం భీంను ఆదర్శముగా తీసుకోవాలి

**నార్నూర్,అక్టోబర్ 22 మేజర్ సూర్య న్యూస్:**

ఆదివాసీ జాతి రత్నం కొమురంభీంను సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ అన్నారు. మంగళవారం కొమురం భీం 84వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో అయన విగ్రహానికి పూల మాల వేసి శ్రద్దాంజలి ఘటించారు. అడవి



బిడ్డల హక్కులు సాధించడం కోసం దాదాపు 12 సంవత్సరాలు పోరాడి అసువులు బాసిన గొప్ప పోరాట యోధుడని కొనియాడారు. ఆదివాసుల అస్తిత్వాన్ని చాటిన సామజిక పరివర్తకుడు అని అన్నారు. అయన పోరాటాల నుంచి స్పూర్తి పొంది హక్కుల కోసం కదం తొక్కాలని అయన అన్నారు. కార్యక్రమంలో ఉట్నూర్ డిఎస్పి. నాగేందర్, జిల్లా సార్మేడి దుర్గు పటేల్, వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ యునుస్ అక్బాని, తుడుందెబ్బ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావ్, జేఏసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తం,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జ్ఞానోబా పుష్పుర్,మాజీ జడ్పీటీసీ కర్మాన్నార్ బ్రీజలాల్,పెసా చైర్మన్ రాథోడ్ సికిందర్, ప్యాక్స్ ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, డైరెక్టర్ కాంతారావ్ దుర్గే, జై భారత్ అధ్యక్షుడు పెందూర్ దీపక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవ్ రావ్ లోఖండే, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ, మేస్రం శేఖర్, నార్నూర్ సిఐ రహీం పాషా, ఉట్నూర్ సిఐ మొగిలి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రూప్ దేవ్,మడావి మాన్కు, మాజీ ఎంపీపీ మేస్రం రూప్ దేవ్, కనక ప్రభాకర్,ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి అర్క గోవింద్, మాజీ ఉప సర్పంచ్ చౌహాన్ మహేందర్, చంద్రశేఖర్,పిడి విశ్వనాథ్, అన్నా భావు సాటే కమిటీ మండల అధ్యక్షుడు కోరంగ మహేందర్, బాజీరావు, సయ్యద్ ఖాసిం, జాకిరుల్లా ఖాన్, మాజీ ఎంపిటిసి రమేష్,మాణిక్,ఆదివాసీ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ ముగ్గురు అమ్మాయిలు పాల్గొనునున్నట్లు పి.డి జి. నాందేవ్ తెలిపారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమీకృత సాగు విధానాలపై అవగాహన

**మందమర్రి, అక్టోబర్ 22, సూర్య మేజర్ న్యూస్.**

వ్యవసాయ కళాశాల విద్యార్థులకు సమీకృత వ్యవసాయ సాగు విధానం, డ్రోన్ సాంకేతికత వినియోగంపై వ్యవసాయ శాఖ అధికారులు మండల వ్యవసాయ అధికారి గార్లర్ల కిరణ్మయి, ఏఈవోలు ముత్యం తిరుపతి, సయిండ్ల కనకరాజులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం మండలంలోని బొక్కలగుట్ట గ్రామంలోని ఎర్ర రాజలింగు సమీకృత వ్యవసాయ క్షేత్రంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, జగిత్యాల, ప్రాంతములోని సిరిసిల్ల కళాశాలలకు చెందిన కృషి అనుభవ విద్యార్థులకు సమీకృత వ్యవసాయ విదానం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమీకృత వ్యవసాయంతో ఇంటికి కావలసిన తిండి గింజలతో పాటు, వ్యవసాయ వ్యర్థాలతో పశువులకు మేకలకు కోళ్లకు చేపలకు మేత సమృద్ధిగా లభిస్తుందని, అంతేకాకుండా అనుబంధ రంగాలైన పాడి, చేపల పెంపకం, కోళ్ళు, తేనెటీగల పెంపకం వంటి చిన్నతరహా పరిశ్రమలు చేపట్టడం వలన అదనపు ఆదాయం లభిస్తుందని, నష్ట భయం తగ్గుతుందని తెలిపారు. అనంతరం సారంగపల్లి గ్రామంలోని నాగమల్లేశ్ కు చెందిన వ్యవసాయ క్షేత్రంలో డ్రోన్ పరికరం ద్వారా కేవలం పది లీటర్ల నీటిని వాడి కేవలం ఆరు నిమిషాల్లో ఒక ఎకరా విస్తీర్ణంలో పురుగు మందులు పిచికారి చేసుకోవచ్చునని ప్రదర్శనాత్మకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తిరుపతి, శ్రీధర్, నవితేజ, శ్రీచరణ్, విపిన్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

